## మీ క్లినిక్ లో VAW ని గుర్తిస్తే ఏం చేయాలి

- ఎట్టి పరిస్థితుల్లోనూ హాని చేయవద్దు
- అవసరమైతే పరీక్ష ద్వారా హింసను గుర్తించండి
- సానుభూతితో కూడిన ప్రతిస్పందన
- చికిత్స
- అవసరమైతే సఖి కేంద్రాలకు పంపించడం
- వైద్య మరియు చట్టపరమైన సాక్ష్యాధారాలను సేకరించడం
- సమాజంలో రోల్ మోడల్స్ గా వ్యవహరించడం




## ఎవరిని సంప్రదించాలి ?

### హెల్ప్ లైన్ నెంబర్లు

| | |
|---|---|
| ఆపదలో ఉన్న మహిళలు | 1091 |
| మహిళల గృహ హింస | 181 |
| జాతీయ మహిళా కమిషన్ | 011-26942369<br>011-26944754 |
| చైల్డ్ హెల్ప్ లైన్ | 1098 |
| పోలీస్ | 100 |




Violence Against Women
is A Social Evil with
Huge Impact
On Women's Health.

## LET'S TAKE A VOW TO ERADICATE VAW



**Dr Hrishikesh Pai**
President,
FOGSI



**Dr Madhuri Patel**
Secretary General,
FOGSI



**Dr Alka Pandey**
VP FOGSI
Incharge



**Dr Kiranmai Devineni**
Chairperson, No To
Violence Against
Women Committee

fogsiofficial fogsiofficial fogsiofficial @fogsiHQ

Designed by PORE BROTHERS 9923300500

**FOGSI PRESIDENTIAL INITIATIVE**

# SAMATA

## GENDER EQUALITY

**INTERNATIONAL DAY FOR ELIMINATION OF VAW**
NOVEMBER 25TH, 2023

An initiative by **FOGSI**



# UNITE

## INVEST TO PREVENT

# VAW

President **Dr Hrishikesh Pai**
Secretary General **Dr Madhuri Patel**
Vice President **Dr Alka Pandey**
Chairperson - No to Violence Against Women Committee
**Dr Kiranmai Devineni**

Contributors - **Telugu**
**Dr Shailaja Nalluri** • **Dr Kiranmai Devineni**



FOGSI PRESIDENTIAL INITIATIVE

# SAMATA

GENDER EQUALITY

**INTERNATIONAL DAY**
**FOR ELIMINATION OF VAW**
NOVEMBER 25TH, 2023

## VAW అంటే ఏమిటి

మహిళలపై హింస అనేది వారి జీవితాలు మరియు ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం కలిగిస్తుంది . VAW ప్రపంచవ్యాప్తంగా స్థూల మానవ హక్కుల ఉల్లంఘనగా గుర్తించబడింది.
ఐక్యరాజ్యసమితి ఆర్టికల్ 1 VAW ని ఈ విధంగా నిర్వచించారు: "బెదిరింపు బలవంతం లేదా స్వేచ్ఛా హరణతో సహా మహిళలకు శారీరక, లైంగిక లేదా మానసిక హాని కలిగించే చర్యలన్నీ మరియు దాని ఫలితంగా జరిగే లింగ ఆధారిత హింస , అది పబ్లిక్ లేదా ప్రైవేటు లో జరుగుతున్నా"

## VAW ఎంత సాధారణం?

ప్రపంచవ్యాప్తంగా 736 మిలియన్ల మంది మహిళలు అంటే ప్రతి ముగ్గురు స్త్రీలలో ఒకరు వారి జీవితకాలంలో ఒక్కసారైనా జీవిత భాగస్వామి వల్ల కాని వేరొకరి వల్ల కాని శారీరక లేదా లైంగిక హింసకు గురి అవుతారు

## VAW మూలాలు

- విషపూరితమైన పురుషత్వం
- లింగ పక్షపాతం
- పితృస్వామ్య సమాజం
- జెండర్ మూస ధోరణి
- సెక్సిజం

## గైనకాలజిస్ట్ లు VAW గురించి ఎందుకు తెల్సుకోవాలి మరియు మాట్లాడాలి?

మహిళల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు చాలా వరకు హింసతో ముడి పడి ఉన్నాయి. గర్భధారణ సమయంలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు హింసలో మూలాలు కలిగి ఉంటాయి. స్త్రీ వ్యాధి నిపుణులు తమని సంప్రదించే స్త్రీల జీవన విధానంలో హింస వల్ల జరిగే మార్పులు గుర్తించగలరు. మహిళలు కూడా వారితో తమ పట్ల జరిగిన హింస గురించి చెప్పే అవకాశం ఉంది.

శిక్షణ పొందిన స్త్రీ వ్యాధి నిపుణులు సంవేదన కలిగి ఉంటే , హింస కు గురి కాబడిన వారిని గుర్తించి చికిత్స అందించగలరు. లైంగిక హింస లో సాక్ష్యాధారాలను సేకరించగలరు. అవసరమైతే వారిని సఖి కేంద్రాలకు పంపించగలరు.



## VAW రకాలు

- **శారీరక హింస:**
  యాసిడ్ దాడులు, పరువు హత్యలు, స్త్రీ హత్యలు, లైంగిక హింస
- **మానసిక హింస:**
  ఆర్థిక బానిసత్వం, భావోద్వేగ దుర్వినియోగం, బెదిరింపు, వెంబడించడం, ఈవ్ టీజింగ్ , నేరపూరిత బెదిరింపు
- **శారీరక మరియు మానసిక హింస:**
  గృహ హింస

## చట్టం ద్వారా రక్షణ:

- **యాసిడ్ దాడి ప్రయత్నం:**
  సెక్షన్ 326 B IPC, 5-7 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా
- **యాసిడ్ దాడి:**
  సెక్షన్ 326 A IPC, 10 సంవత్సరాలు తక్కువ కాకుండా జైలు శిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్ష, బాధితురాలి వైద్య ఖర్చులను భరించేందుకు జరిమానా
- **లైంగిక వేదింపులు:**
  - సెక్షన్ 354 IPC , 1 నుంచి 5 సంవత్సరాలు జైలు శిక్ష మరియు జరిమానా
  - నిర్భయ చట్టం 2013
  - సెక్షన్ 375 IPC : అత్యాచారానికి వ్యతిరేకంగా
  - సెక్షన్ 354 A IPC : లైంగిక వేదింపులు మరియు అవాంఛిత శారీరక సంబంధానికి వ్యతిరేకంగా
  - పోక్సో చట్టం 2012: లైంగిక వేదింపుల నుండి మైనర్లను కాపాడుతుంది
- **వెంబడించడం:**
  సెక్షన్ 354 D IPC : 1 నుండి 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా
- **వాయురిజం:**
  సెక్షన్ 354 P IPC:
  మొదటి నేరం రుజువైతే 1 నుండి 3 సంవత్సరాల జైలు శిక్ష, అంతకంటే ఎక్కువ 3 నుండి 7 సంవత్సరాల జైలు శిక్ష
- **ఈవ్ టీజింగ్:**
  సెక్షన్ 294: గరిష్టంగా 3 నెలల వరకు
  సెక్షన్ 509 IPC: స్త్రీని అవమానించేలా ప్రవర్తించినా లేదా ఏదైనా వస్తువును ఉపయోగించి అవమానించినా 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష
- **నేరపూరిత బెదిరింపు:**
  సెక్షన్ 503 IPC : 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ
- **గృహ హింస :**
  గృహ హింస చట్టం 2005 భౌతిక, లైంగిక , మాటల ద్వారా మరియు ఆర్థిక హింసకు సంబంధించినది. తక్షణం రక్షణను మంజూరు చేస్తుంది. నేరస్థుడికి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుంది.

